## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

**జాతీయ తెలుగు దిన పత్రిక**






PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 188 | శనివారం 7 ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


# మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి

రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో (మీరు సరైనది అనుకున్నది చేయండి) అంటూ వ్యంగ్యంగా విమర్శించారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం ఉదయం చేపట్టిన నిరసనలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు.

శుక్రవారం ఉదయం పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన కొనసాగించారు. భారత్, అమెరికా డీల్‌ను ట్రాప్ డీల్‌గా వర్ణిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆ సమయంలో వారితోపాటు రాహుల్ గాంధీ కూడా పాల్గొని నినాదాలు చేశారు. అప్పుడే మీడియాతో మాట్లాడుతూ, జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ విమర్శించారు.



అదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీ ప్రసంగం తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని, ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ వాకౌట్ చేసిన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, చైనా అంశాలపై తమ ఆందోళనలకు సరైన సమాధానం రాలేదనే కారణంతో సభను బహిష్కరించామని ఖర్గే తెలిపారు. "ప్రధాని ప్రసంగానికి స్పందించాల్సిన అవసరం లేదు. కానీ ఆయన చెప్పిన అసత్యాలకు సమాధానం ఇవ్వాల్సి వస్తోంది. అబద్ధాలను పదేపదే చెప్పడం ఆయన అలవాటైపోయింది" అని ఖర్గే విమర్శించారు. 97 నిమిషాల ప్రసంగంలో ప్రధాని గత 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్ల చరిత్ర గురించి మాత్రమే మాట్లాడారని, కానీ ప్రస్తుత సమస్యలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవాణే రాసిన స్మృతిగ్రంథం (మెమోయర్) అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం సభను తప్పుదోవ పట్టించిందని ఖర్గే ఆరోపించారు.

### ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడింది?

"ఆ పుస్తకం ఇప్పటికే ప్రచురితమై మా చేతుల్లో ఉంది. అయితే అది ప్రచురించలేదని రక్షణ మంత్రి పార్లమెంట్‌లో ఎలా చెబుతారు? ఇది మీ కళ్ల ముందే ఉన్న విషయం" అంటూ ప్రశ్నించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అదే విషయాన్ని పునరావృతం చేశారని, చివరికి రాహుల్ గాంధీ సభలో పుస్తకాన్ని చూపించిన తర్వాత నిజం బయటపడిందన్నారు. అలాగే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తినప్పుడు ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడిందని ఖర్గే ప్రశ్నించారు.

"నిజం వినండి, సమాధానం ఇవ్వండి. లేదంటే ఖండించండి" అని వ్యాఖ్యానించారు. ప్రధాని ప్రసంగంలో విషయపరమైన సమాధానాలు లేకపోవడంతోనే ప్రతిపక్షం వాకౌట్ చేసినట్లు చెప్పారు. "మేం లేవనెత్తిన సమస్యలకు ఆయన దగ్గర సమాధానం లేదు. తర్వాత మాపై విమర్శలు చేయడమే చేశారు" అని విమర్శించారు. సిక్కు సమాజాన్ని అవమానించామన్న ఆరోపణలను కూడా ఖర్గే ఖండించారు. "సిక్కు సమాజాన్ని మేం గౌరవిస్తాం. డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి రెండుసార్లు ప్రధానిగా సేవలందించారు" అని గుర్తుచేశారు. గత 10 ఏళ్లుగా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడమే తప్ప ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని ఖర్గే ఆరోపించారు.

### ప్రధాని ప్రసంగం అంతా అసత్యాలతోనే!

అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ప్రధాని ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యసభలో ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. "ప్రధాని ప్రసంగం అసత్యాలతో, అసహనంతో నిండి ఉంది. 97 నిమిషాల ప్రసంగం నిరాశాజనకం" అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు. అంతర్జాతీయ అంశాలపై కూడా కేంద్ర ప్రభుత్వం మౌనం పాటిస్తోందని రమేశ్ ఆరోపించారు. భారత్– పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని చేసిన వ్యాఖ్యలపై ప్రధాని స్పందించలేదని ప్రశ్నించారు. అలాగే చైనా అంశంలో కూడా స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.

# విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

ప్రముఖ సినీ నటుడు, 'తమిళగ వెట్రి కజగం' పార్టీ అధినేత దళపతి విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయపు పన్ను శాఖ తనకు విధించిన రూ.1.50 కోట్ల భారీ జరిమానాను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఉత్తర్వులు చట్టబద్ధంగానే ఉన్నాయని, నిర్ణీత గడువులోపే ఆ నోటీసులు జారీ అయ్యాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. దీంతో విజయ్ ఇప్పుడు ఆ జరిమానా చెల్లించడం లేదా పై కోర్టులకు వెళ్లడం అనివార్యమైంది. ఈ కేసు మూలాలు 2015 నాటివి. 2015 సెప్టెంబర్‌లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విజయ్ నివాసంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో విజయ్ నటించిన 'పులి' సినిమాకు సంబంధించి కొన్ని కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ సుమారు రూ.15 కోట్ల అదనపు ఆదాయాన్ని పొందారని, కానీ ఆ మొత్తాన్ని తన ఆదాయపు పన్ను రిటర్నుల్లో చూపించలేదని ఐటీ శాఖ ఆరోపించింది. 2015–16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఈ ఆదాయాన్ని దాచిపెట్టారన్నది ప్రధాన అభియోగం.



### రూ.1.50 కోట్ల పెనాల్టీ

సోదాల్లో లభించిన ఆధారాల మేరకు ఐటీ శాఖ చర్యలకు ఉపక్రమించింది. లెక్కల్లో చూపని ఆ రూ.15 కోట్ల ఆదాయానికి సంబంధించి, 2022 జూన్ 30న ఒక ఉత్తర్వు జారీ చేసింది. దీని ప్రకారం విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ విజయ్ 2022లోనే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి బెంచ్, 2022 ఆగస్టు 16న పెనాల్టీ చెల్లింపుపై మధ్యంతర స్టే విధించింది.

### వాదనలు ఏంటి?

విజయ్, ఐటీ శాఖ తరఫున హోరాహోరీ వాదనలు జరిగాయి. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ కాలం చెల్లింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 275 ప్రకారం, 2019 జూన్ 30 లోపే ఈ ఉత్తర్వులు ఇవ్వాలి. కానీ మూడేళ్లు ఆలస్యంగా ఇచ్చారు కాబట్టి దీన్ని రద్దు చేయాలి" అని విజయ్ తరఫున వాదనలు వినిపించారు. చట్టంలోని సెక్షన్ 263 ప్రకారం, షోకాజ్ నోటీసు జారీ చేయడం, పెనాల్టీ విధించడం అన్నీ నిబంధనల ప్రకారమే, నిర్ణీత గడువులోపే జరిగాయి. ఇందులో ఎలాంటి ఉల్లంఘన లేదు" అని ఐటీ శాఖ వాదనలు వినిపించింది.

### న్యాయమూర్తి తీర్పు ఇదే

ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి గత నెలలో (జనవరి 23న) తీర్పును రిజర్వ్ చేశారు. తాజాగా శుక్రవారం తుది తీర్పు వెలువరించారు. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ గడువులోపే ఉంది. ప్రక్రియలో ఎలాంటి లోపాలు కనిపించడం లేదు. కాబట్టి ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నాం" అని న్యాయమూర్తి ప్రకటించారు.

### విజయ్‌కు ఉన్న ఆప్షన్ ఏంటి?

పిటిషన్‌ను కొట్టివేసినప్పటికీ, కోర్టు విజయ్‌కు ఒక వెసులుబాటు కల్పించింది. ఐటీ శాఖ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ లేదా సంబంధిత అప్పీలేట్ అథారిటీని ఆశ్రయించడానికి విజయ్‌కు స్వేచ్ఛ ఉందని తెలిపింది. పరిమితి చట్టం కాకుండా ఇతర అంశాలపై అక్కడ పోరాడవచ్చని సూచించింది. రికార్డుల ప్రకారం, విజయ్ 2016–17 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.35.42 కోట్ల ఆదాయాన్ని డిక్లేర్ చేశారు. అయితే సోదాల్లో బయటపడ్డ ఆ రూ.15 కోట్ల అదనపు ఆదాయం లెక్కల్లో లేకపోవడమే ఇప్పుడు ఈ జరిమానాకు దారితీసింది.

# 'ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు'

జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్‌కు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఛాలెంజ్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. బిహార్ ఎన్నికల సమయంలో ఎన్‌డీఏ కూటమి మహిళలకు రూ.10 వేలు పంపిణీ చేసిందని, అది నియామావళిని ఉల్లంఘించడమే అంటూ ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని విచారించింది. ఈ సందర్భంగా అత్యున్నత ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారు' అని చురకలంటించింది. ఇప్పుడు ఈ న్యాయ వేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అంటూ ప్రశ్నించింది.

"అసెంబ్లీ ఎన్నికల్లో మీకు ఎన్ని ఓట్లు వచ్చాయి? ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారు. ఇప్పుడు ప్రజాదరణ పొందడానికి న్యాయ వేదికను ఉపయోగించుకుంటున్నారా? ఇంతవరకు వేచిచూడకుండా అప్పుడే ఎవరైనా ఆ పథకం గురించి మా దృష్టికి తీసుకువచ్చి ఉండాల్సింది. ఇప్పుడు వచ్చి ఎన్నికలను రద్దు చేయాలంటూ ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు. ఈ సమస్య కేవలం రాష్ట్రానికి సంబంధించినది కాబట్టి, మీరు హైకోర్టును సంప్రదించండి." అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. మరోవైపు, ఎన్నికల ముందు ఉచితాల గురించి దాఖలైన పిటిషన్‌ను పరిశీలిస్తున్నామని, మార్చిలో వాటిని విచారిస్తామని ధర్మాసనం పేర్కొంది.

### ఎన్నికల్లో ఘోర ఓటమి పాలైన జన్‌సురాజ్ పార్టీ !

గతేడాది నవంబర్‌లో బిహార్‌లో 243 స్థానాలకు గానూ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అందులో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి 202 స్థానాలను గెలుచుకుని అధికారాన్ని నిలబెట్టుకుంది. అయితే, ఆ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ పార్టీ 238 స్థానాల్లో పోటీకి దిగి ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. అంతేకాదు, ఆ పార్టీ అభ్యర్థుల్లో చాలా మంది తమ డిపాజిట్లనూ కోల్పోయారు. ఈ నేపథ్యంలో జన్ సురాజ్ పార్టీ (జేఎస్‌పీ) ఎన్‌డీఏ కూటమి గెలుపును సవాల్ చేస్తూ బిహార్‌లో కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, జన్‌సురాజ్ పార్టీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సీ.యు. సింగ్ తన వాదనలు వినిపించారు. ఎన్‌డీఏ కూటమి, ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ప్రకటించిన పథకాన్ని 'ఎంసీసీ' అమల్లో ఉండగానే అందుకు సంబంధించిన నిధులు విడుదల చేసిందని ఆయన

## కొడంగల్ హైస్కూల్లో క్రీడా పోటీలు..



**రన్ న్యూస్ :వికారాబాద్ 06.** కొడంగల్ :పట్టణ కేంద్రంలో స్థానిక బాయ్స్ హైస్కూల్ లో శుక్రవారం నాడు సీఎం కప్ క్రీడా పోటీలను విద్యార్థిని విద్యార్థులు, ఈయొక్క క్రీడా పోటీల్లో పాల్గొన్నారు ఈసందర్భంగా కబడ్డీ,ఖోఖో,వాలీబాల్, పోటీల్లో పాల్గొని తమ సత్తాను చాటుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు. ఈసందర్భంగా కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ పోటీల్లో నెగ్గిన విద్యార్థులకు గోల్డ్,మరియు సిల్వర్,బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో కొడంగల్ పీడీ అజీజ్,హస్నాబాద్ పీడీ అనిల్ కుమార్,హైస్కూలు హెచ్ఎం గోపాల్,ఉపాధ్యాయులు నర్సింలు, పలువురు ఉపాధ్యాయులు పీఈటీ లు పాల్గొన్నారు.

## మా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ప్రధానికి లేదు

ప్రధాని నరేంద్రమోదీపై కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు, రాజ్యసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. గురువారం రాజ్యసభలో ప్రధాని చేసిన ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటి కూడా లేదని ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్‌ను నడపడం లేదని విమర్శించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఖర్గే.. నరేంద్రమోదీ అబద్ధాలు మళ్లీమళ్లీ చెప్పడమే తన పనిగా పెట్టుకున్నారని ఖర్గే ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో జరిగిన చర్చకు ప్రధాని గురువారం సమాధానమిచ్చారు. అయితే ప్రధాని 97 నిమిషాల సమాధానంలో ఒక్కటైన్నా ముఖ్యమైన విషయంగానీ, తప్పనిసరి విషయంగానీ లేదని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై తాము చేసిన ప్రతిపాదనల్లో ఒక్కదానికి కూడా ప్రధాని స్పందించలేదని ఖర్గే చెప్పారు. ఆయన కేవలం 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్లు అని ఏదేదో మాట్లాడారని ఎద్దేవా చేశారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఆర్మీ మాజీ చీఫ్ నరవణె పుస్తకం విషయాన్ని ప్రస్తావించంగానే అధికార పక్షం మొత్తానికి నొప్పి కలిగిందని ఖర్గే వ్యాఖ్యానించారు.

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోయిస్టులు, ఒక కమాండో మృతి

మహారాష్ట్ర లోని గడ్చిరోలిలో మరో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. నిన్న (గురువారం) ఉదయం నుంచి భద్రతాబలగాలు, మావోయిస్టుల (మీుశీఅర్ం) మధ్య జరుగుతున్న ఎదురుకాల్పుల్లో ఒక కమాండో కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భమ్రాగడ్ తాలూకాలో గురువారం నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఇందులో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తోపాటు పలు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులతో జరిగిన ఎదురుకాల్పుల్లో సీ-60 కమాండో దీపక్ చిన్న మాధవి (38) తీవ్రంగా గాయపడటంతో అతడిని హెలికాప్టర్‌లో భమ్రాగడ్‌లోని ఆస్పత్రికి తరలించగా అక్కడ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో అధికారి కూడా గాయపడగా.. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా ప్రాంతంలో మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## మీకు చేతకకాపోతే చెప్పండి స్పీకర్ కు సుప్రీం ఫైనల్ వార్నింగ్

**న్యూఢిల్లీ :** ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు చివరి అవకాశమిచ్చింది. ఈ అంశంపై మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టమైన గడువు విధించింది. నిర్ణీత గడువులోగా నిర్ణయం ప్రకటించకపోతే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌ల ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని గత విచారణలో వ్యాఖ్యానించిన కోర్టు, ఈసారి మరింత కఠినంగా వ్యవహరించింది.విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇప్పటికే విచారణ జరుపుతున్నారని కోర్టుకు తెలిపారు. ఒక ఎమ్మెల్యే పిటిషన్‌పై విచారణ పూర్తయిందని, మరో ఇద్దరిపై ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్ణయం తీసుకోవడానికి మరింత సమయం కావాలని ఆయన కోరారు.ప్రభుత్వ న్యాయవాది అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, తుది అవకాశంగా మూడు వారాల గడువు మంజూరు చేసింది. ఈ గడువు తర్వాత తదుపరి విచారణ జరుపుతామని పేర్కొంటూ, కేసును మూడు వారాలకు వాయిదా వేసింది.

## 10 తర్వాత ట్రేడ్ డీల్‌పై ఉమ్మడి ప్రకటన

**న్యూఢిల్లీ :** భారత్, అమెరికా మధ్య ఒక ప్రధాన వాణిజ్య ఒప్పందం ప్రకటించిన తర్వాత, రెండు దేశాలు ఇప్పుడు ఒప్పందం పూర్తి వివరాలు వెల్లడికి సిద్ధమవుతున్నాయి. దీనిపై ఒక ఉమ్మడి ప్రకటన రెడీ చేస్తున్నాయి. ఈ ఉమ్మడి ప్రకటన రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల్లో లేదా అంతకంటే ముందుగానే వస్తుంది. రెండు రోజుల తరువాత, అమెరికా ఒక కార్యనిర్వాహక ఉత్తర్వు జారీ చేస్తుందని భావిస్తున్నారు, ఇది భారతీయ వస్తువులపై సుంకాలను 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తుంది.ఈ సమాచారాన్ని కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్, వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ అందించారు. ఈ వారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన అదే హై-ప్రొఫైల్ వాణిజ్య ఒప్పందం ఇదేనని వివరించారు. ఈ ఒప్పందంపై దాదాపు ఒక సంవత్సరం నుంచి చర్చలు కొనసాగుతున్నాయి.

# సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై అవగాహన అవసరం

నగర మేయర్ గుండు సుధారాణి

ఆస్కీ వాలంటరీ బృందం చే సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై అవగాహన కార్యక్రమాలు...

సర్వీస్ డెలివరీ మోడ్ లో పనిచేయాలన్న మేయర్....

**వరంగల్ జిల్లా రన్ న్యూస్** సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై ప్రజలకు అవగాహన అవసరం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. శుక్రవారం సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై అవగాహన కలిగించడానికి బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ)ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా ఆధ్వర్యం లో ఆస్కీ వారి సహకారం తో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ ప్రక్రియ పై ప్రజలకు అవగాహన కలిగించడానికి ఆస్కీ నుండి 6 గురు సభ్యుల వాలంటరీ బృందాన్ని నియమించడం జరిగిందని, వీరు నగర పరిధి లోని అపార్ట్మెంట్ అసోసియేషన్స్, పాఠశాలలు, హాస్పిటల్ లలో అవగాహన కలిగిస్తూ డీ స్లడ్జింగ్ (సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ ప్రక్రియ) నిర్వహించడానికి సహకారం అందిస్తారని అన్నారు. ఈ బృంద సభ్యులు సర్వీస్ డెలివరీ మోడ్ లో పనిచేయాలని, ఇందుకోసం చట్టం సూచించిన విధంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి సెప్టిక్ ట్యాంక్ ను ఖచ్చితంగా క్లీనింగ్ చేయించుకోవాలని, దీనివల్ల ప్రజారోగ్య సంరక్షణతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడం, నీటి వనరులు కలుషితం కాకుండా చూడడం వల్ల ప్రజారోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ఇందుకోసం సి పి హెచ్ ఓ- సేప్టేజ్ మేనేజ్మెంట్ చట్టం- 2013, పర్యావరణ పరిరక్షణ చట్టం -1986 తో పాటు సంబంధిత మున్సిపల్ చట్టాలు, ప్రొహిబిషన్ అండ్ ఎంప్లాయ్మెంట్ స్కావెంజింగ్ రిహాబిలిటేషన్ యాక్ట్- 2013 నిబంధనల మేరకు సెప్టిక్ ట్యాంకుల క్లీనింగ్ జరగాలని, మనుషులచే ప్రత్యక్షం గా మల వ్యర్థాల నిర్మూలన ను ప్రభుత్వం నిషేధించిందని, బల్దియా అనుమతులు జారీ చేసిన మెకనైజేడ్ సెప్టిక్ ట్యాంక్ లను వినియోగిస్తూ లైసెన్స్ లు కలిగిన ఆపరేటర్ ల ద్వారా మాత్రమే మల వ్యర్థాల సేకరణ జరుగుతుందని, ఇందుకు సంబంధించి మునిసిపల్ కార్పొరేషన్ 14420 అనే టోల్ ఫ్రీ



నెంబర్ ను ఏర్పాటు చేసి అట్టి నంబర్ కు ఫోన్ చేయడం ద్వారా వారే వచ్చి మల వ్యర్థాలను సేకరిస్తారని తెలిపారు. ఆస్కీ సహకారం తో బల్దియా చేపట్టిన సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ ప్రక్రియ కు ప్రజలందరి సహకారం అవసరం అని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తో పాటు ఆస్కీ ప్రతినిధులు రాజ్ మోహన్, కిరణ్, వెంకటరమణ చిన్నప రెడ్డి, సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకారం కడప,



**ఫిబ్రవరి 06(రన్ న్యూస్ ):**కడప జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తెలియజేయునది ఏమన రేపు శనివారం ఉదయం 10 గంటలకు కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నాతోపాటు జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయుచున్నాము. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు సవితమ్మ గారు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర గారు, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్చార్జులు, మాజీ శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు పాల్గొంటున్నారు. మీరు కూడా పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరుచున్నాను.

## కరకగూడెం మండలంలో వైన్స్‌బెల్ట్ షాపుల మాయాజాలం..?

ఎమ్మార్పీకి మించి విక్రయాలు, దొరకని బ్రాండ్లు బెల్ట్ షాపుల్లోనే లభ్యమవుతున్నాయన్న ఆరోపణలు



**కరకగూడెం, పిబ్రవరి 6. (రన్ న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలంలోని వైన్స్ షాపుల వ్యవహారాలపై మందుబాబుల్లో ఆందోళన పెరుగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ ధరకే మద్యం విక్రయించాల్సి ఉండగా, బెల్ట్ షాపుల్లో మాత్రం ఎమ్మార్పీకి మించి రూ.20 నుంచి రూ.80 వరకు అదనంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైన్స్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు మద్యం ఎమ్మార్పీకి ఇస్తున్నారా..? లేక 10 శాతం, 20 శాతం వరకు అదనంగా చూసుకొని సరఫరా చేస్తున్నారా..? అన్న సందేహాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. నేరుగా బెల్ట్ షాపులకు వెళ్లే మందుబాబుల జేబులకు భారీ గండిపడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటేడ వైన్స్ షాపుల్లో దొరకని కొన్ని బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో మాత్రం సులభంగా లభిస్తున్నాయన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. దీని వెనుక సిండికేట్ వ్యవస్థ పనిచేస్తోందా..? అనే అనుమానాలు బలపడుతున్నాయి. వైన్స్ షాపులుబెల్ట్ షాపుల మధ్య లోపాయికారీ ఒప్పందాలే ఇందుకు కారణమని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు నెలకొన్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం 'నీమ్మకు నీరెత్తినట్టు' వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తనిఖీలు లేకపోవడం, అక్రమ విక్రయాలపై చర్యలు కనిపించకపోవడంతో అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కనీసం ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి వైన్స్ షాపులు, బెల్ట్ షాపులపై విస్తృత తనిఖీలు చేపట్టి ఎమ్మార్పీకి మించి విక్రయాలు అరికట్టాలని కరకగూడెం మండలంలోని మందుబాబులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకుంటారా..? లేక ఇదే పరిస్థితి కొనసాగుతుందా..? అనే ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది..

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన బృందం

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్



**వరంగల్ శివనగర్ రన్ న్యూస్** శివనగర్ లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ శివనగర్ లోని ప్రభుత్వ హైస్కూల్ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది ప్రధానంగా అక్షయపాత్ర నుండి విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనంలో కూరలు బాగుంటలేదని విద్యార్థులు వాపోయారు అదేవిధంగా విద్యార్థులకు అనుగుణంగా క్లాస్ రూమ్ లు లేకపోవడం వలన విద్యార్థులు ఇరుకు గదులలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు అదేవిధంగా అక్కడ త్రాగునీటి సౌకర్యంకు ట్యాప్స్ కొన్ని పని చేయడం లేదని అన్నారు అదేవిధంగా విద్యా వ్యవస్థకు ఆదివారం పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి విడుదల చేసిన బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయించడం వలన విద్యార్థులకు మెరుగైన విద్య మరియు నాణ్యమైన భోజనం అందడం లేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పే ప్రభుత్వం కనీసం ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులను పరిష్కరించడంలో మాత్రం విఫలమైందనే అన్నారు కాబట్టి తక్షణమే విద్య శాఖ మంత్రి ని కేటాయించాలని ఒక పాఠశాలలో మౌలిక వసతులను కల్పించాలని అన్నారు లేని యెడల పెద్ద ఎత్తున ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కమిటీ సభ్యులు వెనీష్, పవన్ నాయకులు రమేష్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ సెక్రటేరియట్ అగ్రవర్ణ పార్టీ నాయకుల్లారా ఏ ముఖం పెట్టుకొని బీసీల ఓట్లు అడుగుతారు



**సెక్రటేరియట్ రన్ న్యూస్** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న నిరంతర అన్యాయాలపై బీసీ సంఘాలు, బీసీ మేధావులు, ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న మూడు ప్రధాన రాజకీయ పార్టీలుబీసీలకు అనుకూలంగా కాకుండా, స్పష్టంగా బీసీ వ్యతిరేక విధానాలతోనే వ్యవహరిస్తున్నాయని ఈ సందర్భంగా ఖండించినారు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వైఖరి పూర్తిగా బీసీ వ్యతిరేకమని మరోసారి రుజువైంది. మున్సిపల్ ఎన్నికల సందర్భంలో బీసీలకు వ్యతిరేకంగా జారీ చేసిన ప్రభుత్వ జీవోపై కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న వ్యక్తికే కౌన్సిలర్గా బీ-ఫామ్ ఇవ్వడం జరిగింది. ఇది బీఆర్ఎస్ పార్టీకి ఉన్న అసలైన ఓబీసీ/బీసీ దృక్పథాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చింది.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న కాలంలో:బీసీలకు ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించబడ్డాయి. బడ్జెట్‌లో బీసీలకు నిధులు కేటాయించినట్లు చూపించి, వాటిని పూర్తిగా విడుదల చేయకుండా తీవ్రమైన అన్యాయం జరిగింది.బీసీ రిజర్వేషన్ల కోసం ఒక్కరోజు కూడా నిజాయితీతో ఉద్యమం చేయని పార్టీగా బీఆర్ఎస్ నిలిచింది. కులగణన అంశంలో భాగస్వామ్యమై ఉన్నప్పటికీ, దాని ఫలితాలను అమలు చేయడంలో పూర్తి వైఫల్యం చూపింది. ఇక కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పోస్టులన్నింటినీ అధికంగా అగ్రవర్ణాలతో నింపి, బీసీలను పక్కన పెట్టింది. అలాగే బీజేపీ పార్టీ ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీలకు 42%శాతం రిజర్వేషన్లకు రాజ్యాంగ పరిరక్షణ కల్పించే బిల్లు ప్రవేశపెట్టాలని 9 వ షెడ్యూల్ లొ చేర్పించాలని డిమాండ్ చేస్తున్నాము. అడగకుండానే జుబొా రిజర్వేషన్లు ఇస్తున్న కేంద్ర పాలకులు, బీసీలు కు మాత్రం మోకాలు అడ్డం పెట్టటం అన్యాయమని పేర్కొన్నారు కేంద్ర బడ్జెట్‌లో కూడా బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయ స్థాయిలోనూ బీసీలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాల్సిందే అని డిమాండ్ చేసారు.ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని ప్రకటించి, గత రెండు సంవత్సరాల్లో కేటాయించాల్సిన నిధుల్లో కనీసం పది శాతం కూడా ఖర్చు చేయకపోవడం కాంగ్రెస్ పాలకుల బీసీ వ్యతిరేక ధోరణీ కి నిదర్శమన్నారు అదేవిధంగా: యూనివర్సిటీల్లో ఈక్విటీ రూల్స్‌ను తక్షణమే అమలు చేయాలి.బీసీలకు సంబంధించిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలి. లేకపోతే రాబోయే కాలంలో బీసీలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో భారీ ఉద్యమాలకు సిద్ధమవుతారని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాము. అని తెలియ చేశారు ఈ సభలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షులు బాలగోని బాలరాజ్ గౌడు ప్రసంగిస్తూ, మూడు ప్రధాన పార్టీల బీసీ వ్యతిరేక వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఎన్నికల్లో బీసీల చేతిలో చావు దెబ్బ తినక తప్పదని హెచ్చరించారు. అలాగే ఈ కార్యక్రమంలో: బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం తరపున శ్రీకాంత్ లింగేశ్ యాదవ్ ఉస్మానియా యూనివర్సిటీ బీసీ జాక్ లీడర్ రమేష్ యాదవ్ పాల్గొని, యూనివర్సిటీ ఈక్విటీ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా వెంకన్న దుర్గయ్య గౌడు ఎలికంటి విజయ్ కుమార్ అంబాల నారాయణ గౌడు ,బైరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. జారీ చేసినవారు బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరమ్ / బీసీ పొలిటికల్ ఫ్రంట్‌లిలి

## డివిజన్ 25లో గడప గడపకు బీఎస్పీ ప్రచారం

ఏనుగు గుర్తును గెలిపించాలని ప్రజలకు పిలుపు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 6 రన్ న్యూస్)** కొత్తగూడెం ఫిబ్రవరి 0 6( ) కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ 25లో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి కురిమెల్ల శంకరయ్య ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలంటూ ప్రజలను కోరారు. సన్యాసి బస్తి, బర్లీ ఫీట్, ఏరియా పరిధిలో గడప గడపకు తిరుగుతూ ఇంటింటా ప్రచారం చేసిన ఆయన, ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వార్డులోని సమస్యలను తెలుసుకున్నారు. తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలు, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాధాన్యతతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బహుజనుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే పార్టీ బీఎస్పీ మాత్రమేనని, పేదలుకార్మికులుబీసీఎస్సీఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం తన పోరాటం కొనసాగుతుందని కురిమెల్ల శంకరయ్య తెలిపారు. ఈ ప్రాంత పరిస్థితులు మారాలంటే బహుజన్ సమాజ్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తడికెల శివకుమార్, ప్రధాన కార్యదర్శి పూలే, రాంబాబు, అరుణ్ తేజ్తో పాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. కురిమెళ్ళ శంకరయ్య కొత్తగూడెం కార్పొరేషన్ 25వ డివిజన్ అభ్యర్థి

## 69వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ హాకీకి భద్రాద్రి విద్యార్థి ఎంపిక.



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం (రన్ న్యూస్) : ఫిబ్రవరి 7.** ఇటీవల జాతీయస్థాయి జార్ఖండ్ రాంచీలో నిర్వహించిన 69వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ -17హాకీ పోటీలకు భద్రాద్రి జిల్లా కొత్తగూడెం గురుకులం మైనార్టీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎస్. హర్షిత్ ఎంపికయ్యాడు. హర్షిత్ గతంలో అండర్14, అండర్17, అండర్19 విభాగాలలో రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చూపించాడు. అతని కృషి ఫలితంగా జాతీయ స్థాయికి చేరుకోవడం పాఠశాలకే గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా హర్షిత్‌ను ప్రోత్సహించిన గురుకుల మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ జీవన్ సార్, పీటీ మేడం కే. కవిత, పీటీ బత్తుల ఓంకార్ సార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చిన్నప్పటి నుంచి కోచ్‌గా సహాయం చేసిన హిమము గారికి హర్షిత్ కృతజ్ఞతలు తెలియజేశాడు.

## కే.యులో రేపు మెగా జాబ్ మేళా



పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత విష్ణువర్ధన్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ ఆఫీస్ నందు కే.యూ ప్లేస్‌మెంట్ సెల్, హైదరాబాద్ మేజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్తంగా హైదరాబాద్ లో "సి.ఐ.ఎస్ టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో రేపు ఫిబ్రవరి 7వ తేదీ (శనివారం) ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:30 వరకు మెగా జాబ్ మేళా కేయూ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ చిర్రా రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. జాబ్ మేళా 2023, 2024, 2025 డిగ్రీ, బీటెక్ పూర్తయిన వారు మరియు 2026 సంవత్సరాలలో పాస్ అవుట్ ఎనీ గ్రాడ్యుయేట్స్ విద్యార్థులందరికీ అవకాశం ఉంటుంది అని, ఎంపిక అయిన అభ్యర్థులు హైదరాబాద్ కేంద్రంలో పనిచేయాల్సి ఉంటుంది.మొత్తం 650 మంది అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధంగా ఈ మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుంది. ఎంపికైన వారికి వెంటనే నియామక ఉద్యోగ పత్రం ఉచితంగా ఇవ్వబడుతుంది కాబట్టి సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని డాక్టర్ చిర్రా రాజు తెలిపారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు డాక్టర్ సంతోష్, బొల్లం కిరణ్, మేజిక్ బస్ ఫౌండేషన్ బాధ్యులు రాకేష్ ల్యాదేల్ల, నందేశ్వర్ పాల్గొన్నారు.

## సుందరయ్య కాలనీ, శ్రీరాంనగర్‌లో చేతి పంపుల ఏర్పాటు





**వాజేడు ఫిబ్రవరి 6 (రన్ న్యూస్ )** మండలంలోని సుందరయ్య కాలనీ, శ్రీరాంనగర్ గ్రామాల్లో ఏజెన్సీ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని కాపేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేతి పంపులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కాఫెడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూద్దు రాజు ఆదేశాల మేరకు, కెనడా బాలవికాస సంస్థ సహకారంతో నిర్వహించారు. గ్రామ ప్రజలు సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు సర్పంచి రాజబాబు, గుమ్మడిదొడ్డి సర్పంచి బోదేబోయిన భరత్ కుమార్, ఉప సర్పంచి రాజశ్రీ, గ్రామ పెద్దలు, వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, బాలవికాస సంస్థ ప్రతినిధులు ప్రశాంత్, ప్రసాదు, స్వరూప, రమాదేవి, ఉష, పద్మ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


## జోరుగా కొనసాగుతున్న నాల్గవ వార్డు అభ్యర్థి ప్రచారం



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** పరకాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 4వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఏకు దివ్య-విద్య సాగర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు ఇంచార్జి బుర్ర దీప-దేవేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం పరకాల మున్సిపాలిటీ నాలుగో వార్డు అభ్యర్థి ఏకు దివ్య విద్యాసాగర్ ఎన్నికల ప్రచారంలో దీప దేవేందర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో దీప-దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కొత్తగా పరకాల మున్సిపాలిటీల్లో 4వ వార్డ్ లో వేగవంతమైన అభివృద్ధి జరగాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకు దివ్య-విద్య సాగర్ గెలవాల్సిన అవసరం ఉందన్నారు రాబోయే మూడేళ్ళ పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగనుందని అందువల్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపిస్తే అభివృద్ధి పనులు త్వరత్వరగా జరుగుతాయని తెలిపారు.పరకాల మున్సిపాలిటీ 4వ వార్డ్ అభివృద్ధి కోసం డ్రైనేజీ వ్యవస్థ,రహదారి అభివృద్ధి వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు అలాగే ఆసరా పెన్షన్లు రూ" 4వేలు పెంచుతామణి ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో పరకాల మున్సిపాలిటీ 4వ వార్డ్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకు దివ్య -విద్య సాగర్ ఒకటో నెంబర్ చేతి గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# 186 రోజుల నిర్లక్ష్యంపై రాష్ట్ర సమాచార కమిషన్ కఠిన చర్యలు హైదరాబాదు

**హైదరాబాద్ రన్ న్యూస్** రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు బాబురామ్ నాయక్ దాఖలు చేసిన రెండు ఆర్‌టిఐ దరఖాస్తులకు సంబంధించి 186 రోజుల పాటు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన ఘటనపై రాష్ట్ర సమాచార కమిషన్ తీవ్రంగా స్పందించి, సంబంధిత ప్రజా సమాచార అధికారులకు సమాచారం అందించేందుకు ఏడు రోజుల చివరి గడువు విధిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులకు సంబంధించి రెండు కీలక అంశాలు విచారణకు వచ్చాయని తెలిపారు. మొదటగా, మల్లెపల్లి (కొండమల్లేపల్లి), ధనియాల గ్రామం పరిధిలో ఉన్న సుమారు 33 ఎకరాల ప్రభుత్వ బాంచరే భూమిని 1950 సంవత్సరం నుంచి వ్యక్తిగత భూమిగా అక్రమంగా మార్చినట్లు తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ అక్రమ మార్పుకు సంబంధించిన భూ రికార్డులు, మార్పుల ఆధారాలు, అనుమతులు, దస్తావేజులను చట్టం ద్వారా కోరినప్పటికీ, అధికారుల నుంచి ఎలాంటి సమాచారం అందించకపోయిన విషయం కమిషన్ పరిశీలనలోకి వచ్చినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, నల్లగొండ జిల్లా డిఆర్డీఓ డిఆర్డీఏ అధికారిపై నిధుల దుర్వినియోగం, నియామకాలలో అక్రమాలు, గృహ నిర్మాణ పథకాలు మరియు నీటి సరఫరా పథకాల అమలులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని ఆయన తెలిపారు. దీనితో పాటు, సంబంధిత అధికారి సర్వీస్ బుక్‌కు సంబంధించిన వివరాలు కూడా ఆర్‌టిఐ ద్వారా కోరినప్పటికీ, అవి వ్యక్తిగత అంశాలంటూ చెప్పి పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వకుండా తప్పించుకున్న విషయం కూడా కమిషన్ దృష్టికి వచ్చినట్లు స్పష్టం చేశారు. ఆర్‌టిఐ చట్టం 2005 ప్రకారం ఏ దరఖాస్తుకైనా 30 రోజులలోపు సమాధానం ఇవ్వడం తప్పనిసరి అయినప్పటికీ, ఈ రెండు దరఖాస్తులకు సంబంధించి 186 రోజుల ఆలస్యం చేయడం చట్టానికి తీవ్రమైన ఉల్లంఘనగా రాష్ట్ర సమాచార కమిషన్ నిర్ధారించింది. ఈ వ్యవహారంపై స్పందించిన రాష్ట్ర సమాచార కమిషనర్, ఈ రెండు కేసులలోనూ సంబంధిత ప్రజా సమాచార అధికారులకు ఏడు రోజులలోపు పూర్తి, సరైన మరియు స్పష్టమైన సమాచారం అభ్యర్థికి అందజేయాలని ఆదేశాలు పాస్ చేస్తూ, ఇకపై వ్యక్తిగత అంశాల పేరుతో సమాచారం దాచే ప్రయత్నాలు చేస్తే చట్టపరమైన పరిణామాలు తప్పవని కఠిన హెచ్చరిక జారీ చేశారు, అలాగే విధించిన ఏడు రోజుల గడువు ముగిసేలోపు కమిషన్ ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని, గడువు దాటినట్లయితే ఈ వ్యవహారం మరింత తీవ్రమైన న్యాయ చర్యల దిశగా వెళ్లడం అనివార్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ, 186 రోజుల నిర్లక్ష్యం ప్రభుత్వ పారదర్శకతపై జరిగిన తీవ్రమైన దాడి అని, విధించిన ఏడు రోజుల గడువు చివరి హెచ్చరిక మాత్రమేనని, ఈ కాలపరిమితిలో సమాచారం అందించకపోతే రాష్ట్ర సమాచార కమిషన్‌లో తదుపరి చర్యలతో పాటు హైకోర్టును ఆశ్రయించి కచ్చితమైన చట్టపరమైన పోరాటానికి సిద్ధంగా ఉన్నామని, ప్రజల హక్కులు మరియు పారదర్శక పరిపాలన కోసం ఈ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.


TELANGANA INFORMATION COMMISSION
(Under Right to Information Act, 2005)
D.No.5-4-399, Samachara Hakku Bhavan (Old ACB Building), '4' Storied Commercial Complex Housing Board Building, Mojam-Jahi-Market, Hyderabad – 500 001
Phone: 040-24740665 (o),

NOTICE

Case No. 16287/SIC-MP/2025 Date: 23-01-2026

Ref:- 1. 6(1) Application dated 18-08-2025 filed before the PIO.
2. 19(1) 1st Appeal dated 17-10-2025 filed before the 1st Appellate Authority.

&&&

Whereas Sri Kethavath Baburam Naik has filed an appeal U/s 19(3) of the RTI Act, 2005 before this Commission against the Public Authority; and whereas the said appeal is posted for hearing on 06th day of February, 2026 at 10.30 A.M.

A. The Respondents are hereby directed to appear in person before the Commission at 10.30 A.M on 06th day of February, 2026 at Room No.204, Second Floor, along with written affidavits containing:

(i) the action taken (point wise) on 6(1) application / 19(1) appeal.
(ii) copies of information furnished to the appellant and proof of dispatch / receipt / acknowledgement by the appellant.
(iii) point wise counter on the 2nd appeal along with enclosed affidavit duly filled in all respects; and
(iv) the Respondents shall produce a copy of the 4(1) (b) and Registers I & II data for the perusal of State Information Commission.

B. The Appellant to attend the hearing on the said date and time along with affidavits containing the:

(i) points for which information is not furnished; and
(ii). Points for which information furnished is unsatisfactory / incorrect / false giving complete justification in support of his claim.
(iii). The Appellant should bring with him all the connected records, such as, 6(1) application, 19(1) application, copy of the information furnished by the PIO, if any, etc.

All Appeals will be decided on the basis of material placed before the Commission and as per the merits of the case.

Given under the seal of the Telangana State Information Commission on this the 23rd day of January, 2026.

Encl: - (i). 6(1) application; (ii). 19(1) 1st appeal; (iii). 19(3) 2nd appeal; (iv). Blank Affidavit form

// BY ORDER //

SECTION OFFICER
SIC-MP

To
Appellant : Sri Kethavath Baburam Naik, H No.105, Thulja Bhavani Nagar, Injapur, Turkayamjal, Rangareddy District-501510.

Respondent : The Public Information Officer ( RTI Act,2005)
O/o the Collector and District Magistrate, Nalgonda, Nalgonda District-508001.

The First Appellate Authority (U/RTI Act, 2005)
O/o the Collector and District Magistrate, Nalgonda, Nalgonda District-508001.

Note: In case the 6(1) application was transferred to some other PIO u/s 6(3) of RTI Act, a copy of this notice should be transmitted by the PIO mentioned above, to the deemed PIO to also attend the hearing in the Commission on the said date and time.

# యువత స్పోర్ట్స్ లో ముందంజలో ఉండాలలి

ఏ వన్ కాంట్రాక్టర్ కొలగట్ల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో

మంగపేట సెకండ్ ఎస్సై సురేష్ ప్రారంభించారు

**మంగపేట ఫిబ్రవరి 6 ( రన్ న్యూస్)** ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు ఏ వన్ కాంట్రాక్టర్ కొలగట్ల నరేష్ రెడ్డి ఆలోచనతో దబ్బాగట్ల సాంబయ్య ఆధ్వర్యంలో నరేష్ రెడ్డి మాట్లాడుతూ యువకులు మత్తు వ్యాసనలకు బానిస అవుతున్నారని ప్రతి ఒక్క యువత విద్యతో పాటు స్పోర్ట్స్ లో ముందుండాలి అనే ఆలోచనతో గంపోనీగూడెం గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు ఇట్టి కబడ్డీ పోటీలను మంగపేట ఎస్సై సురేష్ కబడ్డీ ట్రేస్ వేసి ప్రారంభించారు కబడ్డీ లో గెలువాలని పట్టుదలతో ముందుకు వెళ్ళాలి గెలుపే విజయం గ భావించాలి అని మాట్లాడడం జరిగింది కబడ్డీ చెడుగుడు ఒక స్వర్సగత జట్టు ఆట జట్టుకు ఏడుగురు ఆటగాళ్ళుంటారు ఆట లక్ష్మి రైడర్ గా పిలువబడే



స్పర్ధి కోర్టులోని ప్రత్యర్థి జట్టు భాగంలోకి శ్వాస తీసుకోకుండా పలుకుతూ భాగంలోకి వీలైనంత ఎక్కువ మందిని తాకడం వారి పట్టుకోపోతే తప్పించుకొని సొంత జట్టు భాగంలోకి తిరిగి రావడం రైడర్ తాకిన ప్రతి ఆటగాడి వలన పాయింట్లు లభిస్తాయి అయితే ప్రత్యర్థి జట్టు రైడర్ ను ఆపితే ఒక్క పాయింట్ సంపాదిస్తుంది తాకిన ఆటగాళ్లు రైడర్ పట్టుకు



బడిన వారు ఆట బయటకు వెళ్లాలి సంపాదించినప్పుడు బయటకు వెళ్లిన ఆటగాళ్లు మరల ఆటలోకి వస్తారు ఇదే కబడ్డీ కబడ్డీ ఆట ఇట్టి కార్యక్రమం లో మంగపేట ఎస్సై సురేష్ కొలగట్ల నరేష్ మండవ రామకృష్ణ హిదయాతుల్లా అయోరి యన్నయ్య తాటి నాగరాజు పోదెం నాగేశ్వరావు క్యాంటిన్ రవి తదితరులు పాలుగోన్నారు

# నర్సంపేట జెడ్పీ సెకండరీ స్కూల లో మునిసిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం పీఓలు,

ఏపీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు.

**వరంగల్ జిల్లా నర్సంపేట రన్ న్యూస్** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణలో పారదర్శకత, సమర్థత ఎంతో కీలకమని, చిన్న పొరపాటు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. శిక్షణ అనంతరం నర్సంపేట మునిసిపల్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు, సీల్స్, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు తదితర సామగ్రి సరైన సంఖ్యలో, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అర్హులైన ఓటర్లకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు అందించాలని, ప్రక్రియ నిబంధనల ప్రకారం, సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి పూర్తిస్థాయి అవగాహనతో పనిచేయాలని, ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న పీఎం జెడ్పీ సెకండరీ స్కూల్ (గాలా) పరిసరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రాధానోపాధ్యులు తక్షణమే శుభ్రత



చర్యలు చేపట్టి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, మునిసిపల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పీఓలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ద్రోహి జగన్.. అభివృద్ధి చేసింది ఒక్క టీడీపీనే

: మంత్రుల ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి

**నంద్యాల, ఫిబ్రవరి 6(రన్ న్యూస్):** నంద్యాల... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ఇప్పుడు కేవలం రాజకీయ ఉనికి కోసం, తిరుమల లడ్డు కల్తీ పాపాన్ని పక్కదారి పట్టించడానికే వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బి.సి. జనార్ధన్ రెడ్డి మరియు నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం నంద్యాలలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సీమ ప్రాజెక్టుల పితామహుడు ఎన్టీఆర్ అని రాయలసీమ కరువు తీర్చడానికి తెలుగు గంగ, ఎస్ఆర్.బిసి వంటి భారీ ప్రాజెక్టులను ప్రారంభించిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌దేనని గుర్తు చేశారు. 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు హయాంలో రూ. 12,000 కోట్లు ఖర్చు చేసి జిల్లాలోని అన్ని చెరువులకు నీరు అందించామని, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా 13 పంపులను ప్రారంభించి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. అనుమతులు లేని ప్రాజెక్టులతో దోపిడీలి "రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా ప్రారంభించి, కేవలం మట్టి పనుల పేరుతో జగన్ తన అనుచరుల జేబులు నింపుకున్నారని. అనుమతులు లేనందున ఎన్.జిటీ జరిమానా వేసినా, అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆ స్టేను తొలగించే ప్రయత్నం ఎందుకు చేయలేదు?" అని నిలదీశారు. అన్నమయ్య ప్రాజెక్టు వైఫల్యం జగన్ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు. తుంగభద్ర గేట్లు కొట్టుకుపోయినప్పుడు కేవలం 5 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేయించి రబీ పంటలను కాపాడిన ఘనత చంద్రబాబుదని . వైసీపీ ఐదేళ్లలో కేవలం రూ. 2,000 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే రూ. 8,000 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. 'యువగళం' పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వేల ఎకరాల్లో సోలార్ ప్రాజెక్టులు, పరిశ్రమలు తీసుకొస్తున్నామని వెల్లడించారు. జగన్ నిజంగా రాయలసీమ బిడ్డ అయితే, అసెంబ్లీకి వచ్చి సీమ అభివృద్ధిపై చర్చకు రావాలని మంత్రులు సవాల్ విసిరారు. లడ్డు వివాదం నుండి తప్పించుకోవడానికే 'చలో పోతిరెడ్డిపాడు' తిరుమల లడ్డు అపవిత్రతపై ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని తట్టుకోలేక, దాన్ని పక్కదారి పట్టించేందుకే వైసీపీ నేతలు ఇప్పుడు 'చలో పోతిరెడ్డిపాడు' వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రులు ఎద్దేవా చేశారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తన సొంత ఊరిలో కట్టిన షాదీఖానాకే నిధులు తెచ్చుకోలేకపోయారని మంత్రి ఫరూక్ విమర్శించారు. అభివృద్ధిపై చర్చించే అర్హత వైసీపీ నేతలకు లేదని, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి మనుగడ ఉండదని వారు స్పష్టం చేశారు.




## కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విభాగ అధిపతి సంగని మల్లేశ్వర్ కు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ పరామర్శ

**వరంగల్ రన్ న్యూస్** కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ తల్లి సువర్ణ ఇటీవల మరణించిన సందర్భంగా శుక్రవారం నాడు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు హనుమకొండ విద్యారణ్యపురి లోని వారి నివాసంకి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా సంగని సువర్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... మల్లేశ్వర్ విద్యావేత్త గా ఎన్నో సేవలు చేశారని, వివిధ సందర్భాల్లో తన వ్యాసాల ద్వారా అందర్నీ మేల్కొల్పారని, కులాలకు సంఘాలకు అతీతంగా ఆయన సేవలు అందించారని ఇలాంటి సందర్భంలో వారికి బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అండగా ఉండి మనోధైర్యాన్నిస్తుందని, వారి తల్లి సువర్ణ కు ఆత్మ శాంతించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఆకుతోటి శ్రీనివాస్, చీకటి శ్రీనివాస్, బోనాల రమేష్, ఉమా మహేష్ లు పాల్గొన్నారు.

## భూర్గంపహాడ్ అంగన్వాడీ కేంద్రంలో , ఐటీసీ మిషన్ సునెప్రా కల్

ఐజీడీ సంస్థ వారు ,శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.




**బూర్గంపాడు ఫిబ్రవరి 6 రన్ న్యూస్ ప్రతినిధి.** ఈ కార్యక్రమంలో భద్రాచలం రాహుల్ సార్,ఐజీడీ సంస్థ నుండీ ఫీల్డ్ కోఆర్డినేటర్స్ ప్రమీల, అభిషేక్, అంగన్వాడీ టీచర్స్ పద్మ, సుమిత్ర, మరియు గర్భిణీ స్త్రీ పాల్గొన్నారు , ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఏఎస్ రాహుల్ సార్ గారు మాట్లాడుతూ , ముందుగా గర్భిణీ స్త్రీ లకు శుభాకాంక్షలు తెలుపుతూ , గర్భిణీ గా ఉన్న సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలను గుర్తుచేశారు , ఆహారం పట్ల శ్రద్ధ వహించి మంచి పోషణ తో కూడిన ఆహారం తీసుకోవాలని తెలిపి స్రశీజ్ హాస్పిటల్ లో నే డెలివరీ అవ్వాలని వివరించి, గర్భిణీ స్త్రీ లకు వడి నిపడం జరిగింది తరువాత ఐటీసీ మిషన్ సునేప్రా కల్ , ఐజిడి సంస్థ నుండిప్రమీల మాట్లాడుతూ , ముందుగా విచ్చేసిన అందరికి నమస్కారం చెబుతు, గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం అనేది చాలా సంతోషకరమైన వేడుక , అదేవిధంగా గర్భిణీగా ఉన్నప్పుడు చాలా జాగ్రత వహించాలి, ప్రధానంగా రక్త హీనత (అనీమియా ) గురించి ప్రస్తావించారు , అనీమియా బారిన పడకుండా మంచి పోషణ తో కూడిన ఆహారం తీసుకోవటంతో పాటు తప్పనిసరిగా రెగ్యులర్ చెకప్ చేయించుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు చిరుధాన్యాలు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం కార్యక్రమం సంతోషాన్ని కలగజేసింది అని తన అభిప్రాయం వ్యక్తం చేశారు.


## 20వ వార్డు అభ్యర్థి పాలకుర్తి శ్రీనివాస్ ను గెలిపించండి



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పాలకుర్తి శ్రీనివాస్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ఇన్చార్జి రవి యాదవ్ అన్నారు శుక్రవారం 20వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ వార్డులో ఉన్న మౌలిక సదుపాయాలు డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలు ఉన్నట్లయితే గెలిచిన వెంటనే తప్పకుండా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతో పనులను చేపడతానని ఓటర్లందరికి హామీ ఇచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వంలో ఉచిత బస్సులు సన్న బియ్యం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు బతుకమ్మ చీరలు మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ పథకాలు కాంగ్రెస్ నాయకత్వంలోనే అమలుపరచడం జరిగిందని గుర్తు చేశారు ఇందులో భాగంగా ఎల్లవేళలా మీ మధ్యనే ఉంటూ వార్డులోని సమస్యలను గుర్తించి పరిష్కరిస్తానని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు కావున పాలకుర్తి శ్రీనివాస్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ రాజేశ్వరరావు మరియు వార్డ్ సభ్యులు ఆవాల జార్జిరెడ్డి రేండ్ల సంపత్ కొండపల్లి చందు సాదు సర్వేశం బొచ్చు శ్రీనివాస్ రఘువీరు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## పిబ్రవరి 28న జరిగే చలో సూర్యాపేట బహిరంగ సభను విజయవంతం చేయాలి

**మంగపేట ఫిబ్రవరి 6 (రన్ న్యూస్)** మంగపేట మండలం లో ఈ రోజు విలేకర్ల సమావేశం లో ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు పుల్లూరు కర్ణాకర్ మాదిగ మాట్లాడుతూ ములుగు జిల్లా మంగపేట మండలం నుండి అధిక సంఖ్య లో తరలి రావాలలి కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన పోలీసుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం లో జరుగుతున్న జాప్యానికి నిరసనగా ఫిబ్రవరి 28న జరుగు చలో సూర్యపేట బహిరంగ సభ విజయవంతం చేయడం కై ములుగు జిల్లాకు చెందిన ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కరుణాకర్ మాదిగ నూతనకల్ మండలం కో ఇన్చార్జిగా నియమించడం జరిగింది పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న మందకృష్ణ మాదిగ పాదాభివందనాలు తెలియజేస్తూ



మరియు వీ౯రా తెలంగాణ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు ఫిబ్రవరి 28వ తారీఖున జరుగు బహిరంగ సభకు శక్తి వంచన లేకుండా ప్రజల మధ్య ఉంటానని జన సమీకరణతో బహిరంగ సభకు హాజరవుతారని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి పాదాభివందనాలు తెలియజేయడం జరిగింది పుల్లూరు కరుణాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు కరుణాకర్ మాదిగ వీ౯రా ములుగు జిల్లా అధ్యక్షుడు

# నూతన క్రీడా మైదానంలో సీఎం కప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్ పీ

**ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి - జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్**

**ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత అన్ని రంగాల్లో ముందు ఉండేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది - ఎస్ పీ రోహిత్ రాజు**

**చర్ల, ఫిబ్రవరి 6 (రన్ న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పూజారి గూడెం శివార్లలో ఎస్ సీ ఏ ( స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్) నిధుల సహకారంతో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమైన క్రీడా మైదానంలో సీఎం కప్ ప్రారంభోత్సవానికి శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చర్ల మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలని లక్ష్యంతో రూ 75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబడిన క్రీడా మైదానంలో ఈ పోటీలు ఘనంగా ప్రారంభించారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని యువ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, క్యారమ్స్, బ్యాడ్మింటన్ పోటీలలో భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఉత్సాహంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడల పట్ల మక్కువ ఉన్న ఏజెన్సీ ప్రాంత యువత తమ ప్రతిభను చాటుకోవడానికి ఈ క్రీడా పోటీలు మంచి అవకాశమన్నారు. ఇప్పటికే భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో తమ సత్తాను చాటుకుంటున్నారని, ఇంకా ఎంతో మంది క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చర్ల సీఐ రాజు వర్మ కృషితోనే ఈ క్రీడామైదానం త్వరగా క్రీడాకారులకు అందుబాటులోకి వచ్చిందని, ఆయన కృషికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అన్ని రంగాల్లో రాణించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే మారుమూల గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇక ముందు కూడా ఏజెన్సీ ప్రాంతవాసుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం, రవాణా సౌకర్యాలను అందించడంలో ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో చర్ల సీఐ రాజువర్మ నిరంతర కృషితోనే ఈ మైదానం త్వరితగతిన మన ముందుకు వచ్చిందని తెలిపారు. భద్రాచలం డివిజన్ లోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం





చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ సెక్రటరీ పరందామయ్య రెడ్డి, చర్ల సిఐ రాజువర్మ, నర్సిరెడ్డి, కేశవ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్





**చర్ల, ఫిబ్రవరి 6 (రన్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల కేసులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా ఓపీ విభాగం, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్, మందుల గది, డయాలసిస్ కేంద్రం తదితర అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.

డయాలసిస్ కేంద్రంలో ప్రస్తుతం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నట్లు సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు వివరించారు. రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలు, సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అటెండెన్స్ రిజిస్టర్లు, ఓపీ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరుపై సమీక్ష నిర్వహించారు. విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును కూడా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అవసరమైన మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. జ్వరం, జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రోగులకు సూచించారు. అలాగే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందుల కోసం ఒక నెల ముందుగానే మెడిసిన్ ఇండెంట్ సమర్పించాలని మెడికల్ ఆఫీసర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, కల్పించవలసిన వసతులపై సమగ్ర నివేదిక అందించాలని, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయి వర్ధన్, వైద్యులు కాంత్, రవికుమార్, నర్సులు, ఫార్మసిస్ట్‌తో పాటు విధుల్లో ఉన్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్రవర్ణ పార్టీ నాయకుల్లారా ఏ ముఖం పెట్టుకొని బీసీల ఓట్లు అడుగుతారు

**సెక్రటేరియట్ రన్ న్యూస్** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న నిరంతర అన్యాయాలపై బీసీ సంఘాలు, బీసీ మేధావులు, ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న మూడు ప్రధాన రాజకీయ పార్టీలుబీసీలకు అనుకూలంగా కాకుండా, స్పష్టంగా బీసీ వ్యతిరేక విధానాలతోనే వ్యవహరిస్తున్నాయని ఈ సందర్భంగా ఖండించినారు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వైఖరి పూర్తిగా బీసీ వ్యతిరేకమని మరోసారి రుజువైంది. మున్సిపల్ ఎన్నికల సందర్భంలో బీసీలకు వ్యతిరేకంగా జారీ చేసిన ప్రభుత్వ జీవోపై కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న వ్యక్తికే కౌన్సిలర్‌గా బీ–ఫామ్ ఇవ్వడం జరిగింది. ఇది బీఆర్ఎస్ పార్టీకి ఉన్న అసలైన ఓబీసీ/బీసీ దృక్పథాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న కాలంలో: బీసీలకు ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించబడ్డాయి. బడ్జెట్‌లో బీసీలకు నిధులు కేటాయించినట్లు చూపించి, వాటిని పూర్తిగా విడుదల చేయకుండా తీవ్రమైన అన్యాయం జరిగింది. బీసీ రిజర్వేషన్ల కోసం ఒక్కరోజు కూడా నిజాయితీతో ఉద్యమం చేయని పార్టీగా బీఆర్ఎస్ నిలిచింది. కులగణన అంశంలో భాగస్వామ్యమై ఉన్నప్పటికీ, దాని ఫలితాలను అమలు చేయడంలో పూర్తి వైఫల్యం చూపింది. ఇక కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పోస్టులన్నింటినీ అధికంగా అగ్రవర్ణాలతో నింపి, బీసీలను పక్కన పెట్టింది. అలాగే బీజేపీ పార్టీ ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీలకు 42%శాతం రిజర్వేషన్లకు రాజ్యాంగ పరిరక్షణ కల్పించే బిల్లు ప్రవేశపెట్టాలని 9 వ షెడ్యూల్ లో చేర్పించాలని డిమాండ్ చేస్తున్నాము. అడగకుండానే జుబౌ రిజర్వేషన్లు ఇస్తున్న కేంద్ర పాలకులు, బీసీలు కు మాత్రం మోకాలు అడ్డం పెట్టటం అన్యాయమని పేర్కొన్నారు కేంద్ర బడ్జెట్‌లో కూడా బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయ స్థాయిలోనూ బీసీలకు పెద్ద మొత్తంలో నిధులు



కేటాయించాల్సిందే అని డిమాండ్ చేసారు.ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని ప్రకటించి, గత రెండు సంవత్సరాల్లో కేటాయించాల్సిన నిధుల్లో కనీసం పది శాతం కూడా ఖర్చు చేయకపోవడం కాంగ్రెస్ పాలకుల బీసీ వ్యతిరేక ధోరణీ కి నిదర్శమన్నారు అదేవిధంగా:యూనివర్సిటీల్లో ఈక్విటీ రూల్స్‌ను తక్షణమే అమలు చేయాలి. బీసీలకు సంబంధించిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలి.లేకపోతే రాబోయే కాలంలో బీసీలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో భారీ ఉద్యమాలకు సిద్ధమవుతారని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాము. అని తెలియ చేశారు ఈ సభలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షులు బాలగోని బాలరాజ్ గౌడు ప్రసంగిస్తూ, మూడు ప్రధాన పార్టీల బీసీ వ్యతిరేక వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఎన్నికల్లో బీసీల చేతిలో చావు దెబ్బ తినక తప్పదని హెచ్చరించారు. అలాగే ఈ కార్యక్రమంలో:బీసీ ఇంటెలెక్చ్యువల్ ఫోరం తరపున శ్రీకాంత్ లింగేశ్ యాదవ్ ఉస్మానియా యూనివర్సిటీ బీసీ జాక్ లీడర్ రమేష్ యాదవ్ పాల్గొని, యూనివర్సిటీ ఈక్విటీ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా వెంకన్న దుర్గయ్య గౌడు ఎలికంటి విజయ్ కుమార్ అంబాల నారాయణ గౌడు ,బైరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. జారీ చేసినవారు బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరమ్ బీసీ పొలిటికల్ ఫ్రంట్

## తెలంగాణ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్,రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు బిసి పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్



**హైదరాబాద్ రన్ న్యూస్** బిసి పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ పాటు కలిసి ఉస్మానియా యూనివర్సిటీ బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు కడారి రమేష్ యాదవ్ పాల్గొని ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ 2026 జనవరి 13న యుజిసి విడుదల చేసినటువంటి ఈక్విటీ రెగ్యులేషన్ బిల్లు గురించి మాట్లాడుతూ ఈ సందర్భంగా సుప్రీంకోర్టు నిర్ణయాన్ని తప్పు పట్టడం జరిగింది. 2016లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి రోహిత్ వేముల మరణం మరియు పాయల్ తద్వి (2019) ఆత్మహత్యలు ఉన్నత విద్యాసంస్థల్లో దళితులు/బహుజనులపై వివక్షపై వారి తల్లులు ఉన్నత విద్యా సంస్థల్లో ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపడానికి 2019లో సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందాని, దాని ఆధారంగా సుప్రీంకోర్టు గైడ్లెన్స్ మేరకు యూజీసీ 2026 జనవరి 13న నూతనంగా యూజీసీ ఈక్విటీ రెగ్యులేషన్ బిల్లును తేవడం జరిగిందని, దానిపై అభ్యంతరాలు తెలుపుతూ అగ్రవర్ణాల విద్యార్థులు, అగ్రవర్ణాల నాయకులు కుట్రపూరితంగా సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సుప్రీంకోర్టు గైడ్లెన్స్ మేరకు తెచ్చిన నూతన ఈక్విటీ రెగ్యులేషన్స్ ను కేవలం వారం వ్యవధిలోనే అదే సుప్రీంకోర్టు మళ్ళీ స్టే విధించడం విచిత్రంగా, హాస్యాస్పదంగా, ఉందని పేర్కొనడం జరిగింది. బిజెపి కేంద్ర ప్రభుత్వం వెంటనే 2026 నూతన ఈక్విటీ రెగ్యులేషన్ బిల్లును దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యాసంస్థలలో తక్షణమే అమలు అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని, లేనియెడల మండల్ ఉద్యమం స్ఫూర్తితో, కమండల్ వారసులకు వ్యతిరేకంగా మలిదశ మండల్ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా కొనసాగిస్తామని కేంద్రంలో కొనసాగుతున్నటువంటి బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో: బీసీ ఇంటెలెక్ట్యువల్ ఫోరం తరపున శ్రీకాంత్ లింగేశ్ యాదవ్ వెంకన్న,దుర్గయ్య గౌడు, ఎలికంటి విజయ్ కుమార్, అంబాల నారాయణ గౌడు ,బైరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 'రైతు సంబరాలు' ఎడ్ల బలప్రదర్శన పోటీల పోస్టర్ ను రిలీజ్ చేసిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల. ఫిబ్రవరి 6(రన్ న్యూస్):** నంద్యాల... ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 16వ తేదీన భారీ ఎత్తున 'రైతు సంబరాలు' నిర్వహించనున్నారు. మహానంది మండల టీడీపీ రైతు కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా అఖిల భారత స్థాయిలో 'ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన' పోటీలు 16-02-2026 (సోమవారం) ఉదయం 8:00 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని వాటికి సంబంధించిన పోస్టర్ ను ఈరోజు నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, నరాల మౌలిశ్వర్ రెడ్డి, కంచర్ల శివ, రాముడు, ఉల్లి మధు, పాశం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ టౌన్ హాల్ నందు జరిగే రంజన్ మాస ధార్మిక సదస్సుకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం



**నంద్యాల, ఫిబ్రవరి 06(రన్ న్యూస్):** నంద్యాల పట్టణం మున్సిపల్ టౌన్ హాల్ నందు ఈ నెల 7వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటల నుండి జమాతుల్ ఉలేమా వల్ అఐమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ అల్ హింద్, నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో రంజాన్ స్వాగత ధార్మిక సదస్సుకు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు హజ్రత్ అబ్దుల్ హాది సాహెబ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, మౌలానా హుస్సేన్ సాహెబ్ రశాది, మౌలానా ఇద్రిస్ సాహెబ్, మౌలానా రషీద్, మౌలానా షరీఫ్, మౌలానా ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ధార్మిక సదస్సుకు హైదరాబాద్, బెంగుళూరుకు చెందిన మత పెద్దలు తమ సందేశాలు, రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉపవాస దీక్షల గురించి, జకాత్ తదితర అంశాలపై ప్రసంగాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కావున ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీ ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ సదస్సుకు మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లుచేశామని, సదస్సు అనంతరం భోజన వసతి కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.

## అడుగడుగునా ఆశీర్వాదాలు, ప్రజలలో ఆదరణ :



**రామగుండం కమిషనరేట్ ఫిబ్రవరి 6(రన్ న్యూస్)** 36వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కల్వల పద్మావతి-రంజిత్ కార్యకర్తలతో డివిజన్ ప్రజలందరినీ గడప గడపకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దీనికి డివిజన్ ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ చిన్నప్పటి నుండి రంజిత్ కష్టాన్ని గుర్తిస్తూ తమ ఓటు చేతి గుర్తుకే వేసి కార్పొరేటర్ గా గెలిపిస్తామని తెలియజేశారు. అంతే కాకుండా డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా పని చేసే రంజిత్ ని తమ ఇంటి బిడ్డగా ఒక తమ్ముడిలా ఎల్లవేళలా అందుబాటులో ఉండే ఒక ప్రజాసేవకుడిలా ఆదరించి డివిజన్ ప్రజలంతా ఒకేమాటగా తమ ఓటు చేతి గుర్తుకేనని తెలియజేస్తూ కల్వల రంజిత్ ని దీవించడం జరిగింది.

## రాపాక ఆనందచారికి పరామర్శ



**రన్ న్యూస్ వరంగల్** గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్సై రాపాక ఆనందచారి తల్లి రాపాక రాజమ్మ ఇటీవల మృతి చెందగా శుక్రవారం ఎన్టీఆర్ నగర్ బొడ్రాయి కమిటీ సభ్యులు మహబూబాద్ జిల్లా తొర్రూరు మండలం వెలికట్ట గ్రామంలోని ఆనందచారి స్వగృహంలో రాజమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆనందాచార్యుని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈకార్యక్రమంలో బొడ్రాయి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపెల్లి యాదగిరి, పల్లెపాటి రమేష్ రెడ్డి కోశాధికారి శ్రీరామోజు మధుకర్ ప్రతినిధులు బొల్లం రవి, ల్యాగల బిక్షపతి, భావండ్లపల్లి కిరణ్ కుమార్, కట్ట నాగరాజు, మాడిశెట్టి తిరుపతి, లింగాల సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.